నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

కాప్రా: హెచ్‌బీకాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న పద్మశాలిసంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్‌కుమార్, కార్పొరేటర్ జే.ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి.శ్రీనివాస్‌రెడ్డి, సంఘం ప్రతినిధులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి.

రామంతాపూర్,డిసెంబర్ 22: ఉప్పల్ శ్రీనివాసహైట్స్ వద్ద చర్చిలో ఆదివారం జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.క్రిస్మస్ పండుగను ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భాస్కర్,హనుమంతారెడ్డి,అర్జున్‌రెడ్డి, హనుమంత్, రాజవర్ధన్,వెంకటేశ్,మహిళా అధ్యక్షురాలు అనితారెడ్డి,పద్మ, కృష్ణ,హనుమంత్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

టోర్నమెంట్‌ను ప్రారంభించిన మర్రి లక్ష్మారెడ్డి, దేవేందర్‌రెడ్డి తదితరులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 22: క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని ఎంఎల్ఆర్ఐటీ విద్యాసంస్థల చైర్మన్ మర్రి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం భాస్కర్‌బాబు బ్యాడ్మింటన్ అకాడమిలో శ్రీ పానిరావు కుంట మెమోరియల్ తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ అండర్ 15,17 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దేవేందర్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.

కీసరలో మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, డిసెంబర్ 22: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి ఆదివారం వేదపండితుల మంత్రోచ్ఛరలణల మధ్య మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారికి తేనె, ఆవుపాలు, పంచామృతంతో మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని నిర్వహించారు.

కాలనీల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా

మాట్లాడుతున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, డిసెంబర్ 22: ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల సంపూర్ణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ శాలివాహన ఎంక్లేవ్‌కాలనీ, సాయిరాంనగర్ (శ్రీరాంనగర్)డబుల్‌బెడ్రూమ్ ఇండ్ల కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ల నూతన కార్యవర్గాల ప్రమాణస్వీకారానికి ఉప్పల్ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గం పరిధిలోని అన్నికాలనీల్లో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరిస్తానని అన్నారు. కాలనీల నూతన కార్యవర్గ సభ్యులను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నవీన్‌గౌడ్, ఎం.కే. బద్రుద్దీన్, కొండల్‌గౌడ్, గిల్బర్ట్, ఎండీ గౌస్, శ్రీకాంత్, కాశీ, శాలివాహన కాలనీ అధ్యక్షులు శంకర్, ప్రధాన కార్యదర్శి శ్రీలత, కోశాధికారి వేణుగోపాల్, 2బీహెచ్‌కే కాలనీ అధ్యక్షులు రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి షఫీ, రవీంద్ర, సఫి,సునీత పాల్గొన్నారు.

భూ కాలభైరవ స్వామికి ఎమ్మెల్యే పూజలు

రామంతాపూర్,డిసెంబర్ 22: ఉప్పల్ భగాయత్‌లో వెలసిన స్వయం భూ కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమైనాయి.

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉదయం స్వామి వారికి అభిషేకం అర్చన తదితర కార్యక్రమాలు జరిగాయి. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదానంలో రాగిడి పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేకల మధుసూదన్‌రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,సూరంశంకర్,తదితరులు పాల్గొన్నారు.

ఆర్యసమాజ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉప్పల్ ఆర్య సమాజ్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.కార్యక్రమంలోబీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, ఉప్పల్ ఆర్య సమాజ్ వ్యవస్థాపకులు ఆచార్య వేద సింధు, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్ ,కోశాధికారి మహీజన్ గంగాధర్,పండిత్ విజయ్ కుమార్, సంపత్,రాహుల్‌బాలాజీ,రమేశ్,తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

మల్కాజిగిరి డివిజన్ విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో సీసీ రోడ్లు, బాక్స్ డ్రైయిన్ నిర్మించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి,డిసెంబర్22:ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్ విష్ణుపురి ఎక్స్‌టెన్షన్ కాలనీలో సీసీ రోడ్లు, బాక్స్ డ్రైయిన్‌ను నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన నాయకులు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, శర్మ, రామారావు, బాబు నాయక్, గిరిరాజ్, రాంచందర్, రవీందర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంటీఎఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

ఎంటీఏఆర్ టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలనగర్‌లోని కంపెనీ కార్మికుల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగిన గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు. కార్మికుల కుంటుంబాలకు అండగా ఉంటామని అన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయొద్దు

కాప్రా, డిసెంబర్ 22: బహిరంగప్రదేశాల్లో చెత్తవేయకుండా కాలనీలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని బాబానగర్‌లో స్థానిక కాలనీవాసుల సహకారంతో బహిరంగ ప్రదేశాల్లో ఎవరూ చెత్తవేయకుండా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, మైకులను కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, జవాన్ నరేష్, ఎస్ఎఫ్ఏ సప్నా, కాలనీ అధ్యక్షులు జలగం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఉమ, కాలనీవాసులు పాల్గొన్నారు.అదేవిధంగా హెచ్‌బీ కాలనీలోని ఇందిరానగర్ రోడ్డులో స్వచ్ఛ ఆటో డ్రైవర్ చెక్క శ్రీను సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను డివిజన్ కార్పొరేటర్ జే.ప్రభుదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛఆటో డ్రైవర్ చెక్క శ్రీనును శాలువాతో కార్పొరేటర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, స్వచ్ఛ ఆటోడ్రైవర్ చెక్క శ్రీను, జవాన్ యాదయ్య, ఎస్ఎఫ్ఏ సాయి, గోవర్ధన్‌రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

హెచ్‌బీకాలనీ ఇందిరానగర్ రోడ్డులో సీసీకెమెరాలను ఏర్పాటు చేసేందుకు సహకరించిన స్వచ్ఛ ఆటో డ్రైవర్ చెక్క శ్రీనును శాలువాతో సత్కరిస్తున్న కార్పొరేటర్ ప్రభుదాస్

'నాగన్న పదాలు' కవితా సంపుటి ఆవిష్కరణ

కవితా సంపుటిని ఆవిష్కరిస్తున్న రాజ్యసభ్య సభ్యుడు ఆర్.కృష్ణయ్య

మేడ్చల్, డిసెంబరు 22 : మేడ్చల్ పట్టణానికి చెందిన నమలికొండ నాగేశ్వర్‌రావు రచించిన 'నాగన్న పదాలు' కవితా సంపుటి పుస్తకాన్ని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య ఆదివారం నగరంలోని బీసీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగన్న పదాలు సంపుటిలో రచయిత సామాజికంగా ఎన్నో విషయాలు ఆవిష్కరించారని, ఇవి సమాజ హితం కోసం ఎన్నో విధాలుగా ఉపయోగపడుతాయన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కవుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుతారపు వెంకటనారాయణ, కోశాధికారి దొంతరబోయిన దైవాదీనం, సంఘం కార్యవర్గ సభ్యులు మిద్దె సురేశ్, సంపంగి నర్సింహా, బీసీ సంఘం నాయకులు నిరంజన్, బాలయ్య, గణేశ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

25న ఉచిత హోమియో వైద్య శిబిరం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీనగర్ కమ్యూనిటీహాల్‌లో ఈనెల 25న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సన్‌రైజ్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా హోమియో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ ట్రస్టు అధ్యక్షుడు వై.సుందర్‌రావు తెలిపారు. సీనియర్ హోమియో కన్సల్టెంట్ డాక్టర్ ఏ మాణిక్యప్రభు సహకారంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరంలో కిడ్నీ, థైరాయిడ్, లివర్, షుగర్ వ్యాధులతో పాటు మానసిక వ్యాధులు, సైనస్, ఎలర్జీ, సోరియాసిస్, కీళ్ల నొప్పులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా హోమియో మందులు ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు ట్రస్టు ప్రధాన కార్యదర్శి మోపర్తి శ్రీకాంత్(9391093876)ను సంప్రదించాలని కోరారు.

భూ బాధితులకు నష్టపరిహారం ఇప్పించాలి

చైర్‌పర్సన్ పావనికి వినతి పత్రం అందజేస్తున్న భూ బాధితులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22: భూ బాధితులకు నష్టపరిహారాన్ని వెంటనే ఇప్పించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్‌కు బాధితులు ఆదివారం వినతి పత్రం అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా 2012 ప్రకారం అతి తక్కువ డబ్బులు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరిస్తే తాము నిరాకరించి తీసుకోలేదని, అవే డబ్బులను ఇప్పుడు ఇచ్చి స్థలాలను లాక్కుంటున్నారని, దీంతో తాము తీవ్రంగా నష్టపోతున్నట్లు ఆరోపించారు. 2013 నోటిపికేషన్ ప్రకారం నోటీసులు జారీ చేసి అందుకనుగుణంగా మార్కెట్ రేటు ప్రకారం 3 రేట్లు ఎక్కువ చెల్లించాలని కోరారు. బాధితుల సమస్యలను ఉన్నతాధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి తమకు డబ్బులు ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడులూ రోడ్డు విస్తరణకు అడిగిన వెంటనే స్వచ్ఛందంగా స్థలాలను అప్పగించేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. భూ బాధితులందరికి ప్రభుత్వ పెద్దలు, మంత్రులు, ఉన్నతాధికారుల సహాయంతో అతి త్వరలో నష్టపరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు సహనం పాటించాలని సూచించారు.

అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది

కీసర, డిసెంబర్ 22: అన్నిదానాల కంటే అన్నదానం చాలా గొప్పదని శ్రీ బంగారు మైసమ్మ ఆలయ చైర్మన్ తుడుం యాదగిరి అన్నారు. కీసరలోని శ్రీ బంగారు మైసమ్మ ఆలయం వద్ద ఆదివారం కీసరకు చెందిన మార్వాడి భవర్‌లాల్ చౌదరి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు భారీగా అన్నదానంలో పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణను 100ఫీట్లకు తగ్గించాలి

అల్వాల్‌లో పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, డిసెంబర్ 22: లోతుకుంట నుంచి అల్వాల్ మెయిన్ రోడ్డు వరకు తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులను 100ఫీట్లకు పరిమితం చేయాలని రాజీవ్ రహదారి ప్రాపర్టీస్ ఓనర్స్ జేఏసీ చైర్మన్ తేలుకుంట సతీష్ గుప్తా కోరారు. ఆదివారం అల్వాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ సతీష్ గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వం రోడ్డును 200ఫీట్లకు విస్తరించాలని ప్రతిపాదించారని, ప్రస్తుతం రోడ్డు విస్తరణలో ఇక్కడ భవనాలు, ఇండ్లకు నష్టం జరుగకుండా 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేయడానికి అభ్యంతరం లేదని అన్నారు.కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, గుమ్మడి నవీన్‌రెడ్డి, శ్రీనివాస్, కమలయ్య, సంజయ్, నవీన్, అనిల్, సందీప్, వెంకటేష్, డాక్టర్ రావు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో భగవద్గీత ప్రచారం

దేవరయాంజాల్‌లో భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న సభ్యులు

శామీర్‌పేట, డిసెంబరు 22: తూంకుంట మున్సిపాలిటీ దేవరయాంజాల్‌లో ఆదివారం త్రైతసిద్ధాంతం– ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వేదిక సభ్యులు మాట్లాడుతూ మార్గశిర మాసానికి ఎంతో ప్రత్యేకత ఉందన్నారు.

ఈ మాసంలో భక్తి ప్రపత్తులతో ఉండి, దైవభక్తితో గ్రంథ పఠనం జ్ఞాన సముపార్జన చేయాలన్నారు. తద్వారా జీవులు శూన్య మాసమైన ధనుర్మాసంలో గురువును శరణు వేడి శూన్యంగా మిలిగిపోతే ఉత్తరాయణంలో మోక్షంనకు చేరగలరన్నారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన వేదిక హైదరాబాద్ కమిటీ అధ్యక్షుడు గిరి, సభ్యులు ప్రేమలత, మంజుల, రమ, శ్రీనివాస్, నర్సింహచారి, కుమార్, జనార్దన్‌రావు, పవన్‌కుమార్, అమరేందర్, మధు, మహేశ్, అజయ్, నీలిమ, విజయ, హారిక, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 22: ప్రతి విద్యార్థి పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టారెడ్డి సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే జరిగింది. కళాశాల సీఈవో బి.శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ కష్టపడిన ప్రతి ఒక్కరికి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఎన్‌టీయూహెచ్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్ రావు, బుజినెస్ అనాలిస్ట్ రవినా గుప్తా, ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు, అధ్యాపకులు, విద్యార్థినులుపాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్న ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకృష్టారెడ్డి తదితరులు

పెద్ద చెరువు రోడ్డుకు మోక్షం

కంకర తేలి అధ్వానంగా ఉన్న పెద్ద చెరువు కట్ట రోడ్డు

మేడ్చల్, డిసెంబరు 22: పెద్ద చెరువు కట్టకు మోక్షం లభించనున్నది. మట్టితో ఉన్న కట్టను సీసీగా మార్చేందుకు మేడ్చల్ మున్సిపాలిటీ బడ్జెట్‌లో రూ.50 లక్షలు కేటాయించారు. మేడ్చల్ మున్సిపాలిటీ 6వవార్డు పరిధిలో మేడ్చల్ పెద్ద చెరువు కట్ట ఉంది. ఈ కట్ట మేడ్చల్ పారిశ్రామిక వాడను పట్టణంతో కలుపుతుంది. జాతీయ రహదారి మీదుగా వస్తే విపరీతమైన ట్రాఫిక్, దూర భారం కూడా. దాదా పు ఏడాదిన్నరగా రోడ్డు వెడల్పు, పై ఓవర్‌ల నిర్మాణం జరుగుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు మరింత పెరిగిపోయాయి. ఉదయం 7 నుంచే ట్రాఫిక్ ప్రారంభమై ఒక్కోసారి రాత్రి 10 గంటల ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతమవుతున్నారు. దీంతో పట్టణవాసులు ప్రధానంగా ద్విచక్రవాహనదారులు పెద్ద చెరువు కట్టను వినియోగిస్తున్నారు. దగ్గరి దారి కావడంతో కిందబస్తీ, మార్కెట్ రోడ్డు, రైల్వే స్టేషన్, వీకర్ సెక్షన్ తదితర కాలనీకి చెందిన వేలాది మంది చెరువు కట్టపై నుంచి వెళ్తున్నారు. వాడకం పెరిగిపోవడంతో పెద్ద చెరువు కట్టపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. వర్షం పడితే మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పట్టణ ప్రజలు ఇబ్బందులను గుర్తించిన 6వ వార్డు కౌన్సిలర్ మణికంఠాగౌడ్ చెరువు కట్టను సీసీ రోడ్డుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని పాలక వర్గం,అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో గురువారం జరిగిన సమావేశంలో రూ.50 లక్షల మంజూరు చేశారు. దాదాపు కిలో మీటరు ఉన్న కట్టను సీసీగా మారితే ఎంతో ఉపయోగకరంగా మారుతుంది. చెరువు కట్ట బాగుకు రూ.50 లక్షలు మంజూరుకు కృషి చేయడంపై కౌన్సిలర్ మణికంఠా గౌడ్, పాలకవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మున్సిపాలిటీ బడ్జెట్‌లో రూ.50 లక్షలు కేటాయింపు

మరిన్ని నిధులు అవసరం

పెద్ద చెరువు కట్ట మరమ్మతుకు రూ.50 లక్షలు సరిపోవని, మరిన్ని నిధులు అవసరమని పలువురు పేర్కొంటున్నారు. చెరువు నీరు ఉన్న వైపు మూడు ఫీట్ల ఎత్తు, నాలుగు ఫీట్ల వెడల్పు రాళ్లతో గోడ కట్టాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ మల్లికార్జునస్వామి తెలిపారు. అంతేగాకుండా లారీలు, టిప్పర్స్ లాంటి వాహనాలను కట్టపై నుంచి అనుమతించకుండాచర్యలు తీసుకోవాలన్నారు. అప్పుడే పట్టణ ప్రజలకు కట్ట ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ దిశగా మున్సిపాలిటీ పాలకవర్గం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అధిక లోడ్ లారీలతో ప్రమాదం

మేడ్చల్ రూరల్, డిసెంబర్ 22: అధిక కంకర లోడుతో వెలుతున్న టిప్పర్ల నుంచి రోడ్డుపై కంకర పడి ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ నర్సిం హ, మాజీ ఉప సర్పంచ్ పెంటారెడ్డి అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ రాయిలాపూర్ గ్రామ శివారులోని కంకర మిషన్ల నుంచి కంకర తీసుకెళ్లే టిప్పర్ లారీలు అధిక లోడ్‌తో వెళ్లడం వల్ల కంకర రోడ్డు మీద పడి వాహనాల రాకపోకలకు ప్రమాదకరంగా మారిందన్నారు. రెండు రోజులుగా ఐదారుగురికి రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలై దవాఖాన పాలయ్యారని ఆరోపించారు. వెంటనే అధికారు లు స్పందించి అధిక లోడుతో నడిచే కంకర లారీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టిప్పర్ లారీల నుంచి పడిన కంకరతో ప్రమాదకరంగా మారిన రాయిలాపూర్ రోడ్డు

అధ్వానంగా సాకేత్ కాలనీ రోడ్లు

కాప్రా, డిసెంబర్ 22:'పేరు గొప్ప ఊరు దిబ్బ' అన్న చందంగా తయారైంది కాప్రాడివిజన్‌లోని సాకేత్ కాలనీ పరిస్థితి. ఒకప్పుడు సాకేత్ కాలనీ అంటేనే అందమైన భవనాలకు, ఆహ్లాదకరమైన వాతావరణానికి పెట్టింది పేరు. అలాంటి కాలనీలో నేడు రోడ్లంటేనే వామ్మో ... అనే పరిస్థితికి వచ్చిందంటే ఈ కాలనీలో రోడ్లు ఎంత దయనీయంగా తయారయ్యాయో అర్థమవుతుంది. కాలనీ మెయిన్ గేటునుంచి అశోక్ స్థూపం ఉన్న కూడలి నుంచి ఒర్ల ఫంక్షన్‌హాలు వరకు ఉన్న అరవై అడుగుల ప్రధాన రోడ్డుతో సహా కాలనీలోని దాదాపు అన్ని అంతర్గత రోడ్లు దెబ్బతిని, గతుకుల మయంగా మారాయి. రోడ్ల దుస్థితిని పట్టించుకునేవారే కరువయ్యారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. రోడ్ల దుస్థితిపై డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజును వివరణ రోడ్లకోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు ఆమోదం కోసం పంపామని, ఆమోదం లభించిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని అన్నారు.

సాకేత్ కాలనీలో గుంతలు పడిన అంతర్గత రోడ్లు

బాయ్స్ హాస్టల్‌ను తొలగించాలి

రామంతాపూర్, డిసెంబర్ 22: రామంతాపూర్ నెహ్రూనగర్‌లో ఇండ్ల మధ్యలో ఉన్న బాయ్స్ హాస్టల్‌లో ప్రతి రోజూ గొడవలు దాని వలన తాము ఇబ్బందులు పడుతున్నామని, దాన్ని తొలగించాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. రాత్రి వేళలలో విధులు ముగించుకొని ఇంటికి వస్తున్న మహిళలను వేధింపులకు గురి చేస్తున్నారని స్థానికులు సుర్వి మురళి, నర్సింగ్‌రావు,యోనా,వెంకట్‌రెడ్డి,వేణుగోపాల్ ఉప్పల్ పోలీసులకు ఆదివారం ఫిర్యాదు చేశారు. మందు తాగి సీసాలను విసిరి వేస్తున్నారని, ఇది ఏంటిని ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారని ఫిర్యాదు పేర్కొన్నారు. రాత్రి వేళలో ఇక్కడి నుంచి వెళ్లాంటే కాలనీ వాసులు భయపడుతున్నారన్నారు. ఈ విషయమై ఉప్పల్ సీఐకి వివరించారు. హాస్టల్‌కు అనుమతిలేదన్నారు.రోడ్డుపై వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. జనావాసాల మధ్య ఉన్న హాస్టల్‌ను తొలగించాలన్నారు. ఫిర్యాదు తీసుకున్న సీఐ స్పందించి నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినట్లు తెలిసింది.

సెమీ క్రిస్మస్‌లో చిన్నారుల సందడి

మల్కాజిగిరి, డిసెంబర్ 22: మల్కాజిగిరి సర్కిల్ మల్లికార్జున్‌నగర్‌లో ఆదివారం సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్ గురువులు విజయలక్ష్మి, గంగాధర్, మనోరమ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున్‌నగర్‌లో క్రిస్మస్ పండుగలో పాల్గొన్న చిన్నారులు

వ్యక్తి అదృశ్యం

యాదగిరి(ఫైల్)

జవహర్‌నగర్, డిసెంబర్ 22: వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి గబ్బిలాల్‌పేట్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ గబ్బిలాల్‌పేట్‌లో కానుగంటి యాదగిరి కుటుంబసభ్యులతో కలిసి నివాసముంటున్నారు. యాదగిరి(70) రైల్వే డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేసి ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఈనెల 21న ఉదయం వాకింగ్ వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో యాదగిరి ఆయన కోసం వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుమారుడు శ్రీధర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'హితం' గ్రంథ పాలకుడికి డాక్టరేట్

రమేశ్

మేడ్చల్, డిసెంబర్ 22: గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి గ్రామ పరిధిలో ఉన్న హితం కళాశాల గ్రంథ పాలకుడు రమేశ్‌కు పీహెచ్‌డీ పట్టా లభించింది. ఆయన కుప్పం ద్రవిడయన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను పొందారు. 'క్వాలిటీ ఆఫ్ వర్క్ లైఫ్ లైబ్రరీ ప్రొఫెషనల్ ఇన్ సెలెక్టెడ్ అటానమస్ ఇంజినీరింగ్ కాలేజీ లైబ్రరీస్ ఇన్ హైదరాబాద్ రీజియన్' అనే అంశంపై అధ్యాపకుడు అంజయ్య పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. గతంలో రమేశ్ పలు జాతీయ, అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని, పలు ప్రశంసా పత్రాలను అందుకోగా తాజాగా మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ ద్వారా ఉత్తమ గ్రంథపాలకునికి అవార్డు అందుకున్నారు. రమేశ్‌కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద్ కుమార్, హెచ్‌వోడీలు అభినందించారు.

సెక్యూరిటీ గార్డు మృతి

జవహర్‌నగర్, డిసెంబర్ 22: పురుగుల మందు తాగి సెక్యూరిటీగార్డు మృతి చెందాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేష